నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




ఆత్మకూరు(ఎం) : పుల్లాయిగూడెం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ఎన్నికల హామీలన్నీ అమలు చేశాం.. ప్రజావసరాలు తీర్చుతున్నాం..

- మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి
- రైతులను పట్టించుకోని కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు
- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆత్మకూరు(ఎం) మండలంలో ఎన్నికల ప్రచారం

2లో..



# ప్రతిభకు పెద్దపీట

GOVT JOBS

4లో..

## పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

నిరుపేదల తలుపుతట్టిన ప్రభుత్వ ఉద్యోగాలు
సాధారణ కుటుంబాల నుంచి పెద్ద సంఖ్యలో ఎంపిక
పైరవీలు, డబ్బులకు గతంలో కొలువుల మేళాలు
హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కులం, మతం, డబ్బు, దస్కం, పైరవీలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభకే పెద్దపీట లభిస్తున్నది. అందుకు స్వరాష్ట్రంలో జరిగిన పలు ఉద్యోగాల నియామకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతిభ కనబర్చిన ఎంతో మందికి తుది ఫలితాల్లో సర్కార్ కొలువు తలుపుతట్టింది. సమైక్య పాలనలో పైరవీకారులు, డబ్బున్నోళ్లకే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు దక్కేవని నానుడి ఉండే. బీఆర్ఎస్ పాలనలో అలాంటి వాటికి తావు లేకపోవడంతో వివిధ విభాగాల్లో ఎంపికైన ఉద్యోగుల్లో అత్యధికులు సాధారణ కుటుంబాలకు చెందిన యువకులే ఉంటుండం విశేషం. దాంతో ఎవరి జోక్యం లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్1(నమస్తే తెలంగాణ)/ భువనగిరి కలెక్టరేట్

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

## సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని రంగాల అభివృద్ధి



భూదాన్ పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

- సంక్షేమ సారథి సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం
- 24 గంటల కరెంట్ ఉండాలంటే కారు గుర్తుకు ఓటెయ్యండి
- బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి
- భూదాన్‌పోచంపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం

3లో..

# కమలం కల్లోలం

జిల్లాలో మరింత క్షీణించిన కాషాయ పార్టీ



- బీజేపీ పాత, కొత్త నేతల మధ్య కుదరని సయోధ్య
- గూడూరు నారాయణరెడ్డికి సహకరించని పాత కేడర్
- డిపాజిట్ రావడం కూడా కష్టమేనని అనుమానాలు
- ఆలేరులో ఇంకా కొలిక్కి రాని టికెట్ ఖరారు
- అయోమయంలో బీజేపీ శ్రేణులు
- బీఆర్ఎస్‌లో వరుసగా చేరుతున్న కమలం నేతలు

3లో..

జిల్లాలో కమలం పార్టీ అల్లకల్లోలమైంది. బీజేపీలో ఉన్న నలుగురు నేతలు కూడా తలోదారి అన్నట్లు తయారైంది. కొత్త, పాత నేతలు గ్రూపులుగా విడిపోయి అస్తవ్యస్తంగా మారింది. నాయకుల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఎవరికి వారు యమునా తీరు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీలు దూసుకెళ్తుంటే కాషాయ పార్టీ మాత్రం ఎక్కడా కానరాకుండా పోయింది. భువనగిరి నియోజకవర్గంలో అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఒంటరి అయ్యారు. ఆయనకు ఎవరూ సహకరించడం లేదు. దాంతో బీజేపీ క్యాండిడేట్‌కు డిపాజిట్ దక్కడం కష్టమేనని ఆ పార్టీ నేతలే చెప్పుకొంటున్నారు. ఇక ఆలేరు నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అక్కడ సైతం అంతర్గతంగా లీడర్ల మధ్య వార్ నడుస్తున్నది. ఉన్న నలుగురు లీడర్లలో సయోధ్య లేకపోవడంతో ఆ పార్టీ శ్రేణులు బయటికి వస్తున్నారు. కేసీఆర్ నాయకత్వం, పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

– యాదాద్రి భువనగిరి, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)

# రేపటి నుంచి నామినేషన్లు

## నియోజకవర్గాల వారీగా ఆర్ఓ కార్యాలయాల ఏర్పాటు

- ఎక్కడికక్కడే నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు
- 10వ తేదీ వరకు కొనసాగనున్న ప్రక్రియ
- ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు. బీ-ఫామ్ అందజేత
- తర్జన భర్జనల్లో కాంగ్రెస్, బీజేపీ, ఇతర విపక్షాలు

వివరాలు 7 లో...